# GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

## (ప్రపంచ తెలుగు క్రైస్తవ పరిచర్యలు)

**'ఎగ్జెక్యూటివ్ డైరెక్టర్స్ లెటర్'**

ఫిబ్రవరి-మార్చ్ 2014

ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన డియర్ తెలుగు క్రైస్తవ మిత్రులారా,

ఫిబ్రవరి నెల చాలా బిజీ బిజీగా గడిచిపోయింది. మా యింటిలోనైతే జనవరి 10 నుండి హాస్పిటల్స్‌లోనే గడచిపోయింది ఇంకా అదే పరిస్థితి కొనసాగుతోంది. అంచేతనే ఫిబ్రవరి లెటర్ మీకు పంపలేక పోయాం. మన్నించగలరు! అనేకులు కాల్స్ చేస్తూ వున్నారు. జీటీసీఎమ్ పరిచర్య గూర్చి తెలుసుకొంటూనే వున్నారు. వారికి థేంక్స్ తెలుపుతోన్నాను. జీటీసీఎమ్ తెలుగు క్రైస్తవ సంఘం గూర్చి భారం కలిగి వుందనే వాస్తవం మీకు తెలుసు. గత దినాల్లో చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కొంతమంది తెలుగు క్రైస్తవులను కలిసి జీటీసీఎమ్ గూర్చి తెలియజేయడం జరిగింది. బిలాస్‌పూర్‌లో పాస్టర్. పురోషోత్తం గారి తెలుగు సంఘంలో వాక్యాన్ని పంచుకోవడానికి ప్రభువు సహాయం చేశారు. సంఘం, విశ్వాసులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రభువు చిత్తమైతే మరోమారు వెళ్ళాలనీ, జీటీసీఎమ్ గూర్చి ఇంకా విపులంగా మాట్లాడాలని ఆశిస్తోన్నాను. ప్రార్థించండి. హైదరాబాద్‌లో యూనివర్సల్ బాప్టిస్ట్ సంఘం వారు ఫిబ్రవరి 21,22 తేదీల్లో జీటీసీఎమ్ సెమినార్ జరపవలసిందిగా ఆహ్వానించారు. సంఘానికి దీవెనకరంగానూ దేవునికి మహిమ కరంగానూ జరిగింది. మంచి అరేంజ్మెంట్స్ చేశారు. ఆదివారం ఆరాధనలో కూడా వాక్యాన్ని పంచుకొనే అవకాశం కల్పించారు. వారికి జీటీసీఎమ్ కృతజ్ఞతలు తెలియజేసుకొంటోంది. ఆ సంఘం క్షేమం కోసం ప్రార్థిద్దాం. ఈ జీటీసీఎం పరిచర్యను అనేకానేక సంఘాలు సద్వినియోగం చేసుకొని ఆశీర్వదింపబడాలని కోరుకొంటూన్నాం.

**ఈ మాసం గ్రాసం:**

**"మరియు వారేకమనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరచుచు, దేవుని స్తుతించుచు, ప్రజలందరివలన దయపొందినవారై ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను."**

'సంఘం ఒక సమాజం, ఒక జనం, ఒక యాజక సమూహం, తన యజమానుని గుణాతిశయాలను ప్రచురించడానికి చీకటిలోనుండి వెలుగులోనికి పిలువబడింది.' సంఘం తన యజమానుని దర్శనాన్ని, నియామకాన్ని అర్థం చేసుకోవాలి. తన యజమానితో తన బాంధవ్యాన్ని గుర్తించాలి. తన ఉనికి యొక్క పరమార్థాన్ని గ్రహించాలి. యదార్థతను పరీక్షించుకోవాలి. విధేయతను పునరుజ్జీవింపచేసుకోవాలి. నాయకుణ్ణి, నాయకుని (క్రీస్తు) భారాన్ని గ్రహించి వెంబడించాలి.

కుటుంబానికీ సంఘానికీ ఉన్న సంబంధం చాలా గొప్పది. కానీ సంఘం ఒక కుటుంబంలా ఆలోచించకూడదు. కుటుంబం బాగోగులను గూర్చి ఆలోచిస్తుంది. తనకు తానుగా ఉనికిని కలిగి ఉండగలదు. సంఘం ఒక కుటుంబంలా ఒక చిన్న యూనిట్ కాదు. తాను ప్రపంచ వ్యాప్తమైన సంఘంలో ఒక చిన్న భాగం మాత్రమే గనుక గ్లోబల్ గా ఆలోచించాలి. ఈ దినాల్లో సంఘం గుర్తించ లేకపోతున్న వాస్తవమిదే! వ్యక్తిగతమైన ఒక సంస్థ గానే మనుగడను సాగిస్తోంది. కొన్ని కార్యక్రమాల్లో కలుసుకొనే మిత్రుల్లానే మెలుగుతున్నాయి; కానీ పాలిభాగస్తుల్లా కలిసి బ్రతకడం లేదు. అందుచేత సంఘం తన అద్భుతమైన దృక్పదాన్ని మరచిపోయింది. బాధ్యతను విస్మరించింది.

సంఘం యొక్క ప్రాథమిక బాధ్యత యేమిటో నాతో పంచుకోగలరా? మీ జవాబు కొరకు ఎదురు చూస్తాను. ఇప్పటికి సెలవు

**(ఇది ఒక జవాబు కోరుతున్న ప్రశ్నగా గమనించండి).**

**జి.టి.సి.ఎం. అభ్యర్ధన :**

1. అనేక డినామినేషన్స్, ఫెలోషిప్స్ గానున్న క్రైస్తవ సంఘాల ఐకమత్యం, ఆత్మీయ అభివృద్ధి కొరకు ఆశపడే సంఘాలను, నాయకులను మాకు పరిచయం చేయండి. వారిని సంప్రదిస్తాం. సహకరిస్తాం.
2. మీ మీ సంఘాల్లో, సమాజాల్లో, పట్టణాల్లో సెమినార్స్ కావాలనుకొన్న వారు మమ్మును సంప్రదించండి.
3. ఆయా రాష్ట్రాల్లో, దేశ విదేశాల్లో విస్తరించివున్న తెలుగు క్రైస్తవుల అడ్రస్ లు, ఫోన్ నంబర్స్, ఇమెయిల్ ఐడీస్ మాకు పంపండి. వారిని కూడా పరిచయం చేసుకొంటాం. వారి కొరకు ప్రార్థిస్తాం.

**జి. టి. సి. ఎం ప్రార్ధనాంశాలు :**

- అనేక ప్రాంతాల్లో **'ఆరోగ్యవంతమైన సంఘం'** అనే అంశం మీద సెమినార్స్ జరపాలని ఆశిస్తూన్నాం.
- అనేకమంది నెక్స్ట్ డబ్ల్యుటీసీ ఎప్పుడు, ఎక్కడ అని ఫోన్ చేసి అడుగుతోన్నారు. రెండు సంవత్సరాలకో సారి జరప తలపెట్టిన డబ్ల్యు.టి.సి.ఎస్. ఈ సంవత్సరం దేవుని చిత్తమైతే అమెరికాలోని న్యూ జెర్సీ లోను, భారతదేశంలో కనీసం రెండు ప్రాంతాల్లోనూ జరపాలని ఆశపడుతోన్నాం. ఏర్పాట్ల కొరకూ, ప్రత్యేకమైన దేవుని దీవెన కొరకూ ప్రార్ధించండి. పాల్గొనాలని ఆశపడే వారు మమ్మల్ని సంప్రదించండి.
- జి. టి. సి. ఎం. వ్యవస్థాపకులు అపో .డా. లివింగ్స్టన్ గద్దె, డా. డేవిడ్ చిగురుపాటి, డా. జోసఫ్ పాతూరి గార్ల కొరకూ, ట్రస్టీల కొరకూ, ఆఫీసు సిబ్బంది కొరకూ, ప్రాముఖ్యంగా డబ్ల్యుటిసీఎస్ లో వారి బాధ్యతల కొరకూ ప్రార్ధించండి.
- డా. లివింగ్స్టన్ గద్దె గారు తమ కుటుంబం తరపున ఏర్పాటు చేసిన ట్రస్ట్ డీల్ పూర్తయింది. గుంటూరులో వారి విలువైన రెండెకరాల భూమిని అనాధ బిడ్డల గృహం కొరకు, జీటీసీఎం ఆఫీస్ మరియు కాన్ఫరెన్స్ హాల్స్ నిర్మాణం కొరకు ఇది ఏర్పాటు చేయబడింది. నిర్మాణం కొరకు ప్రార్ధించండి. ప్రభువు తన దాసుని ఇంకనూ ఆయురారోగ్యాలతో తన సేవలో వాడుకోవాలని ప్రార్ధిద్దాం.
- డా. లివింగ్స్టన్ గద్దె గారు తమ మనుమని వివాహనిమిత్తం ఫిలిప్పీన్స్ వెళ్లారు. వివాహం కొరకు, వారి ప్రయాణాల కొరకు ప్రార్ధిద్దాం.
- ఎనిమిదేళ్లుగా జీటీసీఎం ఆఫీస్ మేనేజర్గా ఉత్తమమైన సేవలందిస్తోన్న శ్రీ బెంజమిన్ శామ్యూల్ గారి వివాహం చిరంజీవి సౌభాగ్యవతి సుగుణతో ఫిబ్రవరి20వ తేదీన ఘనంగానూ, దేవునికి మహిమకరం గానూ వారి స్వగ్రామం కాకుమానులో జరిగింది. అనేక మంది దైవసేవకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నూతన కుటుంబం దేవుని కృపలో ఎదుగునట్లు ప్రార్ధించండి.
- ఈ సంవత్సరంలో అనేక ప్రయాణాలు చేయవలసిన నా కొరకు ప్రార్ధించండి. ఈ లేఖను హిమాచల్ ప్రదేశ్ లోని నహాన్ అనే పట్టణం నుండి రాస్తూన్నాను.

## శుభవార్త

జి.ఆర్.క్రో గారి **'పవిత్ర గ్రంధ వ్యాఖ్యానం'** 5000 కాపీలు ఒక్క సంవత్సరంలోనే అమ్ముడైపోయాయి. అనేక మంది నుండి మేము పొందిన స్పందనను బట్టి మరలా 4000 కాపీలు అచ్చొత్తించగలిగాం. కావలసిన వారు వెంటనే జీటీసీయం ఆఫీసును సంప్రదించి మీ కాపీలు బుక్ చేసుకోండి.

| | |
|---|---|
| కాపీ విడి ప్రతి – (జనవరి 2014 నుండి) | రూ. 275.00 |
| బల్క్ఆర్డర్ (పది ఆ పైన) | రూ. 225.00 |

**జీటీసీయం ఆఫీసులో లభ్యమౌతున్న యితర గ్రంధాలు :**

డా. జోసఫ్ పాతూరి గారి రచన : 'క్రైస్తవ వేదాంత శాస్త్రము' (బైబిల్ మూల సిద్ధాంతాలు) ముఖ వెల రూ. 40.00

| | |
|---|---|
| జీటీసీయం మీకు అందజేస్తోన్న వెల విడి ప్రతి | రూ. 30.00 |
| బల్క్ ఆర్డర్ (పది ఆ పైన) | రూ. 25.00 |

(డియర్ బుక్ స్టోర్స్ మేనేజర్స్, దైవగ్రంధ అధ్యయనంలో అనేకులు మేలుపొందాలనే ఆశతో ఈ గ్రంధాన్ని కేవలం ప్రింట్ కాస్ట్ కే మీకు అందజేస్తూన్నాం. దయచేసి ఈ గ్రంధాన్ని వినియోగదార్లకు సౌలభ్యకరంగా వుండేటట్లు విక్రయించవలసిందిగా మనవి.)

తెలుగు సంఘ చరిత్రపై 80 పేజీల పాఠ్యాంశాలుకలిగిన WTCS 2012 సావనీర్ &

WTCS 2012 సెమినార్స్ & ఫోరమ్స్ నోట్స్ కలిపి రూ. 50.00

**కావలసినవారు ఈ నంబర్సుకు కాల్ చేయండి : 08662555687, 9866083001, 9494908413.**

వచ్చే నెలలో మరోమారు కలసికొనే వరకు ఒకరినిమిత్తం ఒకరం ప్రార్ధించుకొందాం.

*క్రీస్తులో మీ సహదాసుడు*

**ప్రియనాథ్ రూఫస్**

*ఎగ్జెక్యూటివ్ డైరెక్టర్*

ఫోన్స్ : 09494908413, 09397904895,e-mail : rufus1410@gmail.com

జి. టి. సి.ఎం. అడ్రస్ : 11-115, చాపరాల వారి వీధి,అశోక్ నగర్, విజయవాడ 520007,
ఫోన్ : 08662555687, 9866083001